జంతు ప్రపంచం

Online-ias.com



# తలకిందులుగా వేలాడుతూ కూడా ఆహారం తీసుకుంటుంది..!

- అమెరికాలోని మూడు నాలుగు రాష్ట్రాలకు అమె రికన్ గోల్డ్‌ఫించ్ రాష్ట్రీయ పక్షి!. ముదురు ఎరుపురంగు శరీరం, తల మీద నల్లటోపీ పెట్టినట్టుగా ఉండే నలుపురంగు, ఎర్రటి ముక్కు, నల్లటి రెక్కలతో చాలా అందంగా ఉంటాయీ పక్షులు. విశేషం ఏమిటంటే... రుతువును బట్టి వీటి రంగు మారుతూ ఉంటుంది!
- ఇవి పిచ్చుకల మాదిరిగా చాలా చిన్నగా ఉంటాయి. 14 నుంచి 19 గ్రాముల బరువు మాత్రమే తూగుతాయి!
- ఎక్కువ ఆనందం కలిగితే గోల్డ్‌ఫించ్‌లు పాటలు పాడుతుంటాయి. ఒక్కోసారి ఆకాశంలో పాటలు పాడుతూనే ఎగురుతుంటాయి!
- ఈ పక్షులు ఆకులు, పుల్లలతో చాలా అందమైన గూటిని నిర్మించుకుంటాయి. అది కూడా పండ్ల చెట్ల మీదే ఎక్కువగా నిర్మించుకుంటాయి!
- గూడు ఎక్కడ కట్టుకోవాలో నిర్ధారించుకున్న తర్వాత మగపక్షి పాట పాడి ఆడ పక్షిని పిలుస్తుంది. అది వచ్చాక, రెండూ కలిసి గూటిని నిర్మించుకుంటాయి. మరో ఆసక్తికరమైన విషయం ఏమిటంటే... గూటు కట్టేశాక, ఆడపక్షి వెళ్లి సాలె పురుగు గూటిలోని దారాలను ఏరుకొస్తుంది. వాటిని తన గూడు చుట్టూ అందంగా అల్లుతుంది!
- గోల్డ్‌ఫించ్‌లు పట్టుకు ఏడెనిమిది గుడ్లు పెడతాయి. అవి నీలి రంగులోను, ఆకుపచ్చ రంగులోను ఉంటాయి!
- పిల్లలు పన్నెండు రోజుల్లో ఎగరడం నేర్చుకుంటాయి. అవి గూటిలోంచి వెళ్లిపోయిన తర్వాత తండ్రి పక్షి గూటిని శుభ్రం చేస్తుంది. అందులో ఉన్న చెత్త, చెదారం తీసిపారేసి కొత్త ఆకులు పరుస్తుంది!
- ఆడపక్షి ఒక మగపక్షితో ఒక్కసారి మాత్రమే జతకడుతుంది. గుడ్లు పెట్టి, అవి పిల్లలయ్యి ఎగిరిపోయేవరకూ గూటిలో ఉంటుంది. తర్వాత మరో మగపక్షిని వెతుక్కుంటూ గూడు విడిచి వెళ్లిపోతుంది!
- ఈ పక్షులు పొద్దుతిరుగుడు పూల మీద వాలి, వాటిలోని గింజల్ని చాలా ఇష్టంగా తింటాయి. అందువల్లే అవి ఆ పువ్వులాగే పసుపు రంగులో ఉంటాయని కొందరు అంటూ ఉంటారు!
- వీటి వ్యవహారమంతా రివర్స్‌లో ఉంటుంది. ఇవి తలకిందులుగా వేళ్లాడుతూ కూడా ఆహారాన్ని తినగలవు. నేలమీద నడిచేటప్పుడు ఒక్కోసారి వెనక్కి నడుస్తుంటాయి కూడా!